క్లుప్తంగా

కాంగ్రెస్ మండల కమిటీ ఎన్నిక



నర్సంపేట: కాంగ్రెస్ పార్టీ మండల కమిటీని నర్సంపేట మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్‌నాయక్ ఆధ్వర్యంలో గురువారం ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షుడిగా గజ్జి రాజు, వేముల నవీన్, ప్రధాన కార్యదర్శులుగా పెండ్యాల మధు, తండా శ్రీధర్, జిలకల సంపత్, కోశాధికారి బొజ్జ ఐలయ్య, కార్యదర్శులు కొత్తకొండ శ్యామ్, బుస నర్సింహరాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్, బొబ్బల రమణారెడ్డి, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కర్నాటి పార్వతమ్మ, మాత్య రాథోడ్ గుర్రం, అచ్చయ్య, రామ్‌రెడ్డి, కృష్ణంరాజు, అజయ్, శ్రీను, ప్రదీప్, సంతోష్, మైపాల్‌రెడ్డి, బాలు, జీవన్, చందర్, మైబు, విజేందర్‌రెడ్డి, సురేందర్, కిరణ్, కమలాకర్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నుంచి ఇద్దరు సస్పెన్షన్

ఖానాపురం: బీఆర్‌ఎస్ పార్టీ నుంచి ఇద్దరిని సస్పెండ్ చేస్తున్నట్లు మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వెంకటనర్సయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ కొత్తూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు కోరె రాములు, నాయకుడు నాంచారి కుమార్ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నందున పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఇద్దరి ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేయడం జరిగిందని, నేటి నుంచి పార్టీతో వారికి ఎలాంటి సంబంధం లేదన్నారు.

శివపార్వతుల కల్యాణం

చెన్నారావుపేట: మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ అనుమాండ్ల గణేష్ స్వామి వారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్‌రెడ్డి, మానస దంపతులు స్వామివారికి ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. అర్చకులు సోమేశ్వరశర్మ వేద మంత్రోచ్చారణ మధ్య సీతారాముల కల్యాణ వేడుకలను వైభవంగా జరిపించారు. సాయంత్రం గ్రామంలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చెరుకుపల్లి విజేందర్‌రెడ్డి దంపతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆసరాతో అండగా నిలుస్తున్న ప్రభుత్వం

ఖానాపురం: తెలంగాణ ప్రభుత్వం ఆసరా పింఛన్లతో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఆసరాగా నిలుస్తుందని సర్పంచ్ వెన్ను శృతిపూర్ణచందర్ అన్నారు. ఈ మేరకు మండలంలోని ధర్మారావుపేటలో నూతనంగా మంజూరైన పింఛన్లను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని అర్హులైన వారికి ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చంద్రశేఖర్, పోస్టు మాస్టర్ వీరస్వామి, వార్డు సభ్యులు సురేందర్, రజిత, అశోక్, తదితరులు పాల్గొన్నారు. అలాగే పోషణ్ పక్వాడలో భాగంగా హెల్దీ చైల్డ్ పిల్లలను గుర్తించి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు రాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్‌పై ఫిర్యాదు



ఖానాపురం: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్య ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై బుధవారం రాత్రి భద్రుతండా పరిధికి చెందిన పదో తరగతి విద్యార్థితో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ బండి సంజయ్ విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడడం దుర్మార్గమన్నారు. పేపర్ లీక్‌తో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే మెరుగైన విద్య

రాయపర్తి: ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే మెరుగైన విద్య లభిస్తుందని సర్పంచ్ చెడుపాక కుమారస్వామి అన్నారు. గురువారం మండలంలోని ఆర్‌అండ్‌ఆర్ గ్రామంలోని కమ్యూనిటీ హాల్‌లో సోషల్ వెల్ఫేర్ హాస్టల్ ప్రవేశాల కోసం కోచింగ్ కేంద్రం ప్రారంభించి పలువురు విద్యార్థులకు ఉచిత గైడ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్, హెచ్‌ఎం శైలజ, వార్డు సభ్యులు వెంకన్న, మల్లేష్, జగన్, ఎల్లయ్య, ప్రభాకర్, అంజయ్య, అశోక్, రవి, మహేష్, మధు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు

బీజేపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. నర్సంపేటలో బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నియోజకవర్గ నాయకుడు గోగుల రాణాప్రతాప్‌రెడ్డి పార్టీ జెండాలను ఆవిష్కరించారు. చెన్నారావుపేట, ఖానాపురం, సంగెం మండలాలతో పాటు అన్ని గ్రామాల్లో బీజేపీ శ్రేణులు జెండాలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రానున్న రోజుల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గీసుకొండ మండలం ధర్మారంలో బండి సంజయ్ అరెస్టును ఖండిస్తూ నిరసన తెలిపారు.

-సాక్షి నెట్‌వర్క్



నర్సంపేట: పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న రేవూరి ప్రకాశ్‌రెడ్డి



చెన్నారావుపేట: లింగపురంలో..



ఖానాపురం: అశోక్‌నగర్‌లో..



రాయపర్తిలో..



గీసుకొండ: నిరసన తెలుపుతున్న నాయకులు

వీరహనుమాన్ శోభాయాత్ర



నర్సంపేట పట్టణంలో నిర్వహించిన శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

నర్సంపేట: నర్సంపేట పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయం నుంచి సర్వాపురం హనుమాన్ దేవాలయం వరకు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గురువారం వీర హనుమాన్ విజయయాత్ర నిర్వహించారు. శోభాయాత్రకు ముఖ్య అతిథిగా స్వామి స్థితప్రజ్ఞానంద సరస్వతి హాజరయ్యారు. ఈ సందర్భంగా వెయ్యి మంది భక్తులతో హనుమాన్ చాలీసా పారాయణం అనంతరం స్వామి స్థితప్రజ్ఞానందస్వామి మాట్లాడారు. హనుమంతుని జయంతిని చైత్ర శుద్ధ పౌర్ణమి నాడు జరుపుకుంటామన్నారు. ఈ రోజున హనుమాన్ భక్తులు రోజంతా ఉపవాసం ఉండి హనుమాన్ చాలీసా పఠనం, రామనామ జపం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు, భక్తులు, హనుమాన్ దీక్షా స్వాములు, గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'పది' పరీక్షలు

చెన్నారావుపేట/ఖానాపురం/రాయపర్తి/వరంగల్ (పర్వతగిరి): జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. గురువారం ఆయా మండలాల తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు ఆయా పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా పోలీసుల సాయంతో చర్యలు తీసుకున్నారు. ప్రతి కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలుతోపాటు సజావుగా పరీక్షలు కొనసాగేలా పర్యవేక్షిస్తున్నామన్నారు.



పరీక్ష కేంద్రం వద్ద తహసీల్దార్

జ్యోతిష్య రత్న అవార్డు అందజేత



నర్సంపేట రూరల్: నర్సంపేట మండలంలోని కమ్మపల్లి గ్రామానికి చెందిన కారెంపూడి నారాయణచార్య సిద్ధాంతి మనమడు జ్యోతిష్యులు శంకర్ మహదేవా ఆచార్యకి విశ్వజ్యోతి జ్యోతిష్య విజ్ఞాన సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో జ్యోతిష్యరత్న అవార్డుకు ఎంపికయ్యాడు. ఉగాది పురస్కారాల సమ్మేళనంలో భాగంగా పుచ్చా శ్రీనివాసరావు, కంటి కామకోటి సర్వజ్ఞ శర్మ పాలపర్తి శ్రీకాంత శర్మ తదితరులు అవార్డును ప్రదానం చేశారు. చిన్న వయస్సులో అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు.

సన్మానం

వరంగల్ (పర్వతగిరి): మండలంలోని గోపనపల్లి గ్రామానికి చెందిన చిందు యక్షగాన కళాకారుడు గజవెల్లి శేషాద్రిని తెలంగాణ అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అలాగే మండలంలోని కల్లెడ మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్‌ను ఎమ్మెల్యే అరూరి రమేష్ సన్మానించి అభినందనలు తెలిపారు.

'ఆరోగ్య మహిళ'ను సద్వినియోగం చేసుకోవాలి

నర్సంపేట: మహిళా జర్నలిస్టులు ఆరోగ్య మహిళ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం నర్సంపేట పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఆరోగ్య మహిళా పథకం ద్వారా మహిళా జర్నలిస్టుల కోసం మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మెడికల్ క్యాంపును సందర్శించి మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహిళా జర్నలిస్టుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరోగ్య మహిళా పథకం ద్వారా జిల్లా ఆస్పత్రిలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ గోపాల్, వైద్యులు, సిబ్బంది, జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.



మెడికల్ క్యాంపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సమస్యల పరిష్కారానికే లోక్ అదాలత్



మాట్లాడుతున్న సత్యనారాయణ

రాయపర్తి: అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసమే విద్యుత్ వినియోగదారుల అదాలత్‌లు నిర్వహిస్తున్నట్లు విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ పి.సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌లో విద్యుత్ లోకల్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పలు విభాగాల సంబంధించి వినతులు స్వీకరించి సత్వర పరిష్కారం కోసం చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల సమస్యలను నిర్దేశించిన కాలంలో విద్యుత్ పంపిణీ సంస్థ పరిష్కారంలో జాప్యం చేస్తే తగు పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉన్నతాధికారులు తిరుమల్ రావు, నరేందర్, వర్ధన్నపేట ఏ డీ ఈ ప్రశాంత్, రూరల్ డీ ఈ భిక్షపతి, ఎస్ ఈ మధుసూదన్, ఏఈలు తరుణ్, నిఖిల్, రాములు నాయక్, దయాకర్, కీర్తన, ప్రజాప్రతినిధులు, విద్యుత్ సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

భావ వ్యక్తీకరణపై శిక్షణ



మాట్లాడుతున్న ఇంద్ర కుమార్

వర్ధన్నపేట: పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టాస్క్ కార్యక్రమంలో భాగంగా భావ వ్యక్తీకరణ నైపుణ్యాలపై శిక్షణ కార్యక్రమం ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) శిక్షకుడు ఇ.ఇంద్రకుమార్ గురువారం కళాశాలలో విద్యార్థులకు వినడం, రాయడం, మాట్లాడటం, నేర్చుకోవడం, వ్యక్తీకరించడం లాంటి భావ వ్యక్తీకరణ నైపుణ్యాలను ఆకట్టుకునే విధంగా శిక్షణ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన టాస్క్ కార్యక్రమంలో విద్యార్థులు శిక్షణ పొంది ఉద్యోగాలు పొందాలని వైస్ ప్రిన్సిపాల్ సమత కోరారు. కార్యక్రమంలో టాస్క్ కో ఆర్డినేటర్ సుధారాణి, అధ్యాపకులు బి.శ్రీనివాస్, ఎన్ శ్రీనివాస్‌రావు, శ్రీధర్‌రెడ్డి, కె.సంధ్య, శ్వేత, జ్యోత్స్న, బి.కృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణే లక్ష్యం

వర్ధన్నపేట: అంధత్వ నివారణే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని జెడ్పీటీసీ మార్గం భిక్షపతి అన్నారు. గురువారం మండలంలోని రామోజీ కుమ్మరి గూడెం తండాలో తెలంగాణ కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొడగాని రాజేశ్ ఖన్నా, సర్పంచ్ స్వరూప మంగ్యా నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.



కంటి వెలుగు శిబిరంలో పాల్గొన్న భిక్షపతి

గ్రామాల్లో కంటి వెలుగు ప్రారంభం

గీసుకొండ: గ్రేటర్ వరంగల్ నగరం 16వ డివిజన్ జాన్‌పాకలో కంటి వెలుగు శిబిరాన్ని కార్పొరేటర్ సుంకరి మనీషాశివకుమార్ గురువారం ప్రారంభించారు. సీహెచ్‌ఓ మధుసూదన్‌రెడ్డి, నాయకులు వెంకన్న, గాద్దుల రాజు, అరీఫ్, సుభాష్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. అలాగే సీఎం సహాయ నిధి చెక్కును లబ్ధిదారుడు గంగుల నరేందర్‌కు కార్పొరేటర్ అందించారు.

దుగ్గొండి: మండలంలోని చలపర్తి గ్రామంలో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక సర్పంచ్ ముదరకోల శారద గురువారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడారు. గ్రామాల్లోని ప్రతి నిరుపేదకు కంటి చూపు కోసం ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. గ్రామంలోని ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కిరణ్‌రాజ్, పంచాయతీ కార్యదర్శి కావ్య, ఏఎన్‌ఎం ప్రేమలత, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నర్సంపేట రూరల్: ప్రజలు కంటి సమస్యలతో బాధపడుతున్నారని, వాటిని నివారించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకొచ్చి ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తుందని, ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని చిన్న గురిజాల సర్పంచ్ గడ్డం సుజాత రాజు అన్నారు. మండలంలోని చిన్న గురిజాల గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం సర్పంచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బండారి శ్రీలతరమేష్, కార్యదర్శి సరిత, వైద్యాధికారి, ఏఎన్‌ఎం, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

చెన్నారావుపేట: మండలంలోని ఎల్లాయగూడెం గ్రామానికి చెందిన గంధం బుచ్చి రాములు ఇటీవల తాటి చెట్టుపై నుంచి కిందపడి తీవ్రగాయాలయ్యాయి. ప్రభుత్వం నుంచి మంజూరైన చికిత్స ఖర్చులు రూ. 15 వేలు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గురువారం బాధితుడికి అందించాడు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందికొండ విజయ్‌కుమార్, బీఆర్‌ఎస్ మండల నాయకులు కందకట్ల రాజారాం, నాయకులు ఉన్నారు.

తండాలకు బస్సు సౌకర్యం

వరంగల్ (పర్వతగిరి): ఎర్ర బస్సు ఎరుగని గిరిజన తండాల్లో పల్లె వెలుగు బస్సు ప్రత్యక్షమైంది. వరంగల్ నుంచి మహబూబాబాద్ వరకు తండాలను కలుపుతూ బస్సు సౌకర్యం కల్పించాలని గిరిజనులు మార్చి నెలలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. దీంతో స్పందించిన ఆర్టీసీ యాజమాన్యం గురువారం పర్వతగిరి మండలంలోని ఇస్లావత్‌తండా మీదుగా మహబూబాబాద్ డిపోకు చెందిన బస్సు సర్వీసును ఏర్పాటు చేశారు.

ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

వరంగల్ (పర్వతగిరి): ఆర్టీసీ అందజేస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా

సంక్షిప్త సమాచారం

రైతు సమన్వయ కమిటీ సభ్యుడు సోమేశ్వర్‌రావు అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం దివ్యాంగులకు బస్‌పాస్ మేళా నిర్వహించారు. బస్‌పాస్ మేళాలో 15 మంది దివ్యాంగులకు బస్‌పాస్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బస్‌పాస్ కో ఆర్డినేటర్ దేవేందర్ పాల్గొన్నారు.

మహనీయుల మాసంగా గుర్తించాలి



వర్ధన్నపేట: ఏప్రిల్ మాసాన్ని మహనీయుల మాసంగా గుర్తించాలని తెలంగాణ అంబేడ్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు కంజర్ల మహేష్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణ కేంద్రంలో తెలంగాణ అంబేడ్కర్ సంఘం నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏప్రిల్ నెలలో చాలా మంది మహనీయుల జయంతులు ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో కొండేటి శ్రీనివాస్, తుమ్మల రవీందర్, ఈరెల్లి ఆనందం తదితరులు పాల్గొన్నారు.

'బలగం' తమ్ముడికి సన్మానం



అంజయ్యను సన్మానిస్తున్న సురేందర్‌గౌడ్

సంగెం: బలగం సినిమాలో కొమురయ్య తమ్ముడి పాత్రలో నటించిన అంజయ్యను ఘనంగా సన్మానించారు. మండలంలోని గవిచర్ల గ్రామంలో గురువారం ఉదయం వైస్సార్‌టీపీ మండల అధ్యక్షుడు గుళ్లపల్లి సురేందర్‌గౌడ్ శాలువా కప్పి అంజయ్యను సన్మానించారు. అలాగే కాట్రపల్లిలో సర్పంచ్ ఫోరం జిల్లా అధ్యక్షుడు పూలుగు సాగర్‌రెడ్డి శాలువా కప్పి, పూలబొకే అందించి ఘనంగా సన్మానించారు. సినిమా నటుడిని సినిమాతో పాటుగా స్వయంగా చూడడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

అక్రమంగా తరలుతున్న బెల్లం పట్టివేత



నిందితుల అరెస్ట్ చూపుతున్న పోలీసులు

నెక్కొండ: దర్జాగా కారులో షికారు చేస్తున్నట్లు బిల్డప్ ఇస్తూ.. బెల్లం అక్రమ దందాకు తెర లేపుతున్న వారిపై పోలీసులు కేసు నమోదు చేసిన ఘటన నెక్కొండలో గురువారం జరిగింది. సీఐ హథిరాం నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చిన్నకొర్పోలు శివారు చర్ల తండాలో నర్సంపేట ఎక్సైజ్, సివిల్ పోలీసులు ఉదయం పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో కారు నుంచి బెల్లం, పటికను దించుతున్నారు. మహబూబాబాద్ జిల్లా నిమ్మ తండాకు చెందిన గుగులోతు నరేష్ కుమార్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా కామారెడ్డి జిల్లా నుంచి అక్రమంగా చర్లతండాలో నాటు సారాయి తయారీకి తీసుకువస్తున్నట్లు తేలిందన్నారు. కారులో వస్తే ఎవరికి అనుమానం రాదని, సులభంగా డబ్బులు సంపాదించవచ్చునని దందాకు పాల్పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ అక్రమ దందాకు పాల్పడిన నరేష్‌కుమార్‌ను అరెస్టు చేశామని, గుగులోతు నగేష్ పరారీలో ఉండగా, వీరికి సహకరించిన చర్ల తండాకు చెందిన బోడ రవిలపై కేసు నమోదు చేశారమన్నారు. కారును సీజ్ చేయడంతోపాటు నాలుగు క్వింటాళ్ల బెల్లం, 20 కిలోల పటికను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఎక్సైజ్ ఎస్సై రాధాకృష్ణ, నెక్కొండ పోలీసులు మోహన్, రవికుమార్, సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నల్లబెల్లి: మండలంలోని పంతులుపల్లి గ్రామానికి చెందిన గుండెబోయిన సురేందర్ గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. విషయం తెలిసుకున్న సర్పంచ్ గొనే శ్రీదేవి, గంగిశెట్టి మోహన ప్రసాద్, నూక గోవర్దన్‌లతో పాటు బాధిత కుటుంబ సభ్యులకు చికిత్స నిమిత్తం రూ.22 వేల ఆర్థిక సాయాన్ని అందించి పరామర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గొనే శ్రీదేవి మాట్లాడుతూ మనసున్న మహరాజులు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆన్‌లైన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డుపై అంబేడ్కర్ విగ్రహం నిర్మించొద్దు



రోడ్డుపై అంబేడ్కర్ విగ్రహ నిర్మాణం

వరంగల్ (పర్వతగిరి): మండలంలోని సోమారం నుంచి జములాపురం వరకు వెళ్లే రోడ్డు మధ్యలో అంబేడ్కర్ విగ్రహం నిర్మించొవద్దని జములాపురం గ్రామస్తులు కోరారు. ఈ మేరకు గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. ఆర్‌అండ్‌బీ రోడ్డుకు ఆనుకుని ఉన్న 12 ఫీట్ల రహదారి మా గ్రామానికి ఉంటుందని, సీసీ రోడ్డును మూడు ఫీట్ల వరకు ఆక్రమించుకుని నిర్మాణ పనులు చేపట్టడం సరికాదన్నారు. నిర్మాణ పనుల కారణంగా తమ గ్రామానికి పెద్ద వాహనాలు రాకుండా ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. మరో చోట నిర్మాణం చేపట్టాలని కోరారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రోడ్డు వెడల్పునకు నోటీసులు

చెన్నారావుపేట: రోడ్డు వెడల్పు పనుల కోసం నోటీసులు అందించి కొలతలు వేసినట్లు సర్పంచ్ కుండె మల్లయ్య తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలోని జాగృతి స్కూల్ నుంచి 800 మీటర్ల వరకు రోడ్డు వెడల్పు పనుల కోసం మార్కింగ్ ఇచ్చారు. నర్సంపేట– నెక్కొండ ప్రధాన రహదారి 80 ఫీట్లు, కోనాపురం రోడ్డుకు 40 ఫీట్ల వెడల్పు కోసం నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని, ఈ కొలతల ప్రకారం మార్కింగ్ ఇస్తే అధికారులు పనులు ప్రారంభిస్తామని చెప్పినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ రఫీ, మాజీ జెడ్పీటీసీ జున్నూతుల రాంరెడ్డి, బీఆర్‌ఎస్ మండల నాయకులు బాల్నె వెంకన్న, వార్డు సభ్యులు సతీష్, శ్రీధర్‌రెడ్డి, బండి ఉపేందర్, ఆర్ అండ్‌బీ అధికారులు, తదితరులు ఉన్నారు.